# కొంగ - ముంగిస





అనగనగా ఒక అడవిలో ఒక కొలను ఉండేది. ఆ కొలను దగ్గర పెద్ద చెట్టు ఉండేది. ఆ చెట్టు మీదకి కొత్తగా ఒక కొంగ జంట వచ్చి నివాసం ఉండసాగాయి. ఇలా కొన్ని రోజులు అయ్యాక, ఆడ కొంగ గుడ్లు పెట్టి పొదగ సాగింది. ఒక రోజు మగ కొంగ సాయంత్రం గూడుకి చేరుకోగానే, ఆడ కొంగ "మనం ఇక్కడి నుంచి వెళ్ళిపోదాము, ఈ చెట్టు కింద పుట్టలో ఒక పెద్ద పాము ఉందిట. అది ఈ చెట్టు మీద ఉన్న పక్షి పిల్లలని అన్నీ తిని వేస్తూ ఉండటంతో ఇంతకు ముందు ఉన్న పక్షులన్నీ ఇక్కడి నుంచి వెళ్ళిపోయాయి" అని మగ కొంగతో చెప్పింది.

మన మగ కొంగ ఏమో "అసలు నా తెలివికి ఎవరూ సాటి రాలేరు. నేను ఒక ఉపాయం ఆలోచించాను. ఇక్కడికి దగ్గరలో ఒక ముంగిసని చూశాను మొన్న. నేను కొన్ని చేపలు ముక్కున కరుచుకుని వచ్చి ఒక్కొక్క చేప కొంచెం కొంచెం దూరంలో పడవేసి , చివరి చేపను ఆ పాము ఉండే పుట్ట దగ్గర పడవేస్తాను. అలా అన్ని చేపలని తింటూ వచ్చిన ముంగిస పాముని కూడా తినిపోతుంది.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు మనకి ఏ గొడవ ఉండదు" అని తర్వాత రోజు పొద్దున్నే లేచి అలానే చేసింది.

ముంగిస అలా పడేసిన చేపల్ని తినుకుంటూ వచ్చి, చివరగా పుట్ట దగ్గరికి వచ్చి పాముతో భయంకరంగా పోట్లాడి దానిని చంపేసింది. చంపేసాక విజయ గర్వంతో పైకి చూసేటప్పటికి మన కొంగ గుడ్లు కనపడ్డాయి. అప్పుడు ముంగిస చెట్టు మీదకి ఎక్కి, ఆ గుడ్లని కూడా తినేసి చక్కా పోయింది.

## మరి పిల్లలూ ఈ కథలో నీతి ఏమిటి ?

**ఒక ఉపాయం ఆలోచించినప్పుడు దానితో పాటు ఆ ఉపాయం ప్రయోగించినప్పుడు రాగల ఆపదలని కూడా ఆలోచించగలగాలి. లేకపోతే కొంగకి పట్టిన గతి పడుతుంది అన్న మాట.**

**Keywords: telugu lO china pillala rachanalu, telugulO chinna pillala neeti kathalu, neethi kadhalu, telugulO jataka kathalu , telugu short stories, konga mungisa pAmu katha, upAyam apAyam**

**www.maganti.org**
**Vamsi M Maganti**
**contact@maganti.org**



PDF created with pdfFactory trial version www.pdffactory.com